ముదురుతున్న ఎండలు

- రెండుమూడు రోజులుగా పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు
- తగ్గిన చలి తీవ్రత

ఉష్ణోగ్రతలు..

తేదీ	కనిష్ఠం	గరిష్ఠం
1న	20.2	35.3
2న	19.2	36.3
3న	17.2	36.5
4న	16.7	37.3
5న	17	37.0



కొబ్బరిబోండాల వద్ద జనాలు

ఆదిలాబాద్‌టౌన్: నిన్న మొన్నటివరకు చలి ఇబ్బంది పడిన జనాలు ప్రస్తుతం ముదురుతున్న ఎండలతో అవస్థలకు గురవుతున్నారు. గత రెండుమూడు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాత్రి వేళల్లో చలి తీవ్రత కూడా తగ్గింది. దీంతో జనాలు కూలర్లకు పని చెబుతున్నారు. కొబ్బరిబోండా, శీతలపానియాల దుకాణాలు వెలుస్తున్నాయి. మధ్యాహ్నం 12 గంటలు దాటిందంటే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఆదిలాబాద్ జిల్లా అంటేనే భిన్న వాతావరణానికి నెలవు. జిల్లాలో అత్యధిక వర్షాలు కురువడంతో పాటు చలి కూడా అధికంగా ఉంటుంది. అయితే ఈ ఏడాది చలి ప్రభావం అంతగా కనిపించలేదు. డిసెంబర్, జనవరి మాసాల్లో కొంత ప్రభావం చూపింది. ఈయేడాది కనిష్ఠ ఉష్ణోగ్రతలు 4 డిగ్రీల వరకు నమోదయ్యాయి. ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో జనాలు మూలన పడేసిన కూలర్లను మరమ్మతులు చేయిస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల్లో కూలర్ల దుకాణాలు వెలిశాయి. అదేవిధంగా కొబ్బరి బోండాలు, శీతలపానియాల దుకాణాలు ఏర్పాటు చేశారు. గత వారం రోజుల క్రితం కొబ్బరిబోండ ధర రూ.20 వరకు ఉండగా, ప్రస్తుతం దాని ధర రెట్టింపు అయ్యింది.

తగ్గిన చలి..

జిల్లాలో చలి తీవ్రత తగ్గింది. గత వారం రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. చలి తీవ్రతతో ఇబ్బందులు పడ్డ జనాలు ప్రస్తుతం కొంత ఉపశమనం పొందుతున్నారు. రాత్రి వేళల్లో సైతం ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను వినియోగిస్తున్నారు. మధ్యాహ్నం ఎండ తీవ్రత పెరుగుతోంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 37 డిగ్రీల వరకు నమోదవుతుంది. ఫిబ్రవరి నెలలోనే మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రత ఇలా ఉంటే.. మార్చి, ఏప్రిల్, మేలో దీని ప్రభావం మరింతగా పెరగనుంది.

క్లుప్తంగా

సాంస్కృతిక ప్రదర్శన జయప్రదం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇచ్చోడ: ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పుల వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శనను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బరుకుంట సుభాష్ కోరారు. బుధవారం మండలంలోని అడేగామ(కె)లో పోస్టర్ ఆవిష్కరించారు. మాదిగ దాని ఉపకులాల వారు ప్రదర్శన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్ల గంగన్న, నడుకుంట ఆశన్న, బరుకుంట ఎర్రయ్య పాల్గొన్నారు.

నీటిఎద్దడి తలెత్తకుండా చూడాలి



మాట్లాడతున్న ఎంపీడీవో మోహన్ రెడ్డి

తాంసి: రానున్న వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తాంసి ఎంపీడీవో గడ్డం మోహన్‌రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూస్ ఏఈ ప్రశాంత్‌తో కలిసి పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి సరఫరాపై పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఇంటిపన్ను వసూల్ సైతం వేగవంతంగా చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సమావేశంలో సిబ్బంది ఏపీవో విజయ, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి



బస్సు ప్రారంభిస్తున్న నిమ్మల ప్రతాప్‌రెడ్డి

ఆదిలాబాద్: యువత ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ విభాగ సంఘ్ చాలక్ నిమ్మల ప్రతాపరెడ్డి అన్నారు. వనవాసీ కళ్యాణి పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 6, 7న ప్రయాగ్‌రాజ్‌లో జరగనున్న కుంభమేళాకు బయలుదేరుతున్న ప్రత్యేక బస్సును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందన్నారు. సన్మార్గంలో నడిస్తే సమాజం సరైన దారిలో పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గణేష్, నిఖిల్, శంకర్, మౌనిక, పద్మ పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ ప్రభుత్వ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం నూతన సంవత్సరం డైరీని బుధవారం ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సంగీత నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సంఘం బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జగ్‌రాం అంతర్వేది, రమాకాంత్ గౌడ్, సంతోష్ కుమార్, మంజుల, డీఎస్ చక్రవర్తి, అష్రఫ్ అలీ పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

బోథ్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పీజీటీ ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయుడు దేవ్‌రాజ్(43) గుండెపోటుతో మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పాఠశాలలో సాయంత్రం 4.30లకు దేవ్‌రాజ్ అస్వస్థకు గురై, వాంతులు చేసుకున్నాడు. దీంతో పాఠశాలకు చెందిన మరో ఉపాధ్యాడిని తీసుకుని బోథ్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ హస్పిటల్‌కు వెళ్లాడు. అక్కడు వైద్యులు పరీక్షించి మందులు రాసిచ్చాడు. ఇంజక్షన్ ఇవ్వాలని అన్నాడు. ఆసుపత్రిలో గల మంచం వద్దకు వెళ్లి ఒక్కసారిగా కుప్పకూలాడు. గమనించిన వైద్యుడు వెంటనే సీపీఆర్ చేయడానికి ప్రయత్నించారు. కానీ ఎటువంటి కదలిక లేకపోవడంతో మండల కేంద్రంలోని సీహెచ్‌సీ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు పేర్కొన్నారు.

ఉత్సవాలకు రావాలని ఆహ్వానం

ఖానాపూర్: కడెం మండలం దిల్‌దార్‌నగర్ గ్రామంలోని అక్కకొండ స్వామి ఆలయ వార్షికోత్సవానికి హాజరు కావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తహసీల్దార్ సుజాతకు ఆహ్వానం అందజేశారు. ఈనెల 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరిగే ఆలయ వార్షిక ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు. అనంతరం సీఐ సైదారావును కలిసి ఆహ్వానం అందజేశారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: తెంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం శాసన సభలో ఆమోదం తెలిపినందుకు సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి తెలంగాణ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌక్‌లో క్షీరాభిషేకం చేశారు. ఎస్సీల వర్గీకరణ సాధనలో పోరాటం చేసి 9 శాతం రిజర్వేషన్ సాధించిన తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి ఫ్లెక్సీకి సైతం క్షీరాభిషేకం చేశారు. అంతకు ముందు చౌక్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మల్లెల మనోజ్ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తూ ఎందరో మాదిగ అమరవీరుల పోరాట ఫలితమే రాష్ట్రంలో మాదిగ ఉప కులాలు అనుభవించబోయే వర్గీకరణ ఫలాలునన్నారు. కార్యక్రమంలో నాయకులు మోతే బారికరావు మాదిగ, నక్క రాందాస్, లింగంపల్లి ప్రసన్నకుమార్, దివాకర్, నర్సింగ్, కత్తి గంగాధర్, ముక్కెర అశోక్, మహేందర్, బట్టు మహేందర్, గజ్జల విలాస్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరడిగొండ: మండలంలోని నేరడిగొండ ఫీడర్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ నాగేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ స్తంభాలు సరిచేయడంతో పాటు చెట్ల కొమ్మలను కొట్టడం వంటి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిక

నేరడిగొండ: కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు బీజేపీ జిల్లా నాయకుడు, బోథ్ ఏఎంసీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణ సింగ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. గురువారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో భారీ ఎత్తున నాయకులతో కలిసి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిపారు. అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడలు ప్రారంభిస్తున్న ఆడే గజేందర్

నేరడిగొండ: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. మండలంలోని బుగ్గరాం(బి) గ్రామంలో జరుగుతున్న బుగ్గారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో పయనించాలన్నారు. యువతను ప్రోత్సాహించేందుకు ఎల్లప్పుడు ముందుంటానన్నారు. కార్యక్రమంలో బోథ్ ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, వైస్ చైర్మన్ ఆడే వసంత్ రావ్, డైరెక్టర్ జాదవ్ రూప్‌సింగ్, రాజశేఖర్ రెడ్డి, కపిల్ దేవ్, మహేందర్, సద్దాం, శంకర్, హేమాజీ నాయక్, అనుపట్ల సంజీవ్, నారాయణ రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

తాంసి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అంజనీపుత్ర సేవా సమితి ఆధ్వర్యంలో డైరెక్టర్ కిరణ్ కుమార్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, ఇతర సామగ్రి అందజేశారు. వారితో కలిసి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోశ్ రెడ్డి సైతం విద్యార్థులకు అల్పాహారం కోసం రూ.5 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, అంజనీపుత్ర సిబ్బంది కృష్ణ, ప్రసన్న, రాకేశ్, ఉపాధ్యాయులు సంతోశ్, ఉమాశంకర్ పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు స్పందన



ఇంటర్వ్యూకు హాజరైన నిరుద్యోగులు

ఆదిలాబాద్‌టౌన్: నిరుద్యోగులకు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపల్ అతీఖ్ బేగం అన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ముథూట్ ఫిన్‌కార్ప్ కంపెనీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు పెద్ద ఎత్తున నిరుద్యోగులు హాజరయ్యారు. కంపెనీ ప్రతినిధులు కుమార్, వినయ్ అభ్యర్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించారు. 150 మంది అభ్యర్థులు హాజరు కాగా, 45 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, కోఆర్డినేటర్ కోటయ్య, చైతన్య, కృష్ణ, నరేశ్, కృణాల్, గోపాల్, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో..

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ సైన్స్ డిగ్రీ కళాశాలలో బుధవారం జాబ్‌మేళా నిర్వహించారు. తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సౌజన్యంతో నిర్వహించిన జాబ్‌మేళాకు నిరుద్యోగులు హాజరయ్యారు. హెటిరో లాబొరేటరీస్‌లో ఫార్మాస్యూటికల్ ప్రొడక్షన్‌లో పోస్టులకు 35 మంది అభ్యర్థులు హాజరు కాగా, ఆరుగురిని ఎంపిక చేశారు. కళాశాల ప్రిన్సిపల్ జె.సంగీత, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ శ్రావణి, హెటిరో కంపెనీ ప్రతినిధి విజయ్, జగ్రామ్ అంతర్వేది, ఇమ్రాన్ అలీ, లెక్చరర్లు పాల్గొన్నారు.

రాజనీతి శాస్త్రంలో గోవర్ధన్‌కు డాక్టరేట్



డాక్టరేట్ పట్టా అందుకుంటున్న గోవర్ధన్

నేరడిగొండ: ఇచ్చోడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర లెక్చరర్‌గా పనిచేస్తున్న కొండగోవర్ధన్ బుధవారం డాక్టరేట్ పట్టా పొందారు. రాజనీతి శాస్త్రంలో పొలిటికల్ పార్టీ స్పెషల్ అండ్ పొలిటికల్ అవేర్నెస్ ఆఫ్ గ్రాస్ రూట్ లెవెల్ లీడర్షిప్ ఇన్ ఆదిలాబాద్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ నాయుడు అశోక్ ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేశారు. నేరడిగొండ మండలంలోని మారుమూల గ్రామం గుత్పల నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్న ఆయనకు కళాశాల బృందంతో పాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

విగ్రహం ఏర్పాటుకు విరాళం



గ్రామ పెద్దలకు నగదు అందజేస్తున్న ఉద్యోగులు

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని యాపల్‌గూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆ గ్రామ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం రూ. 10 లక్షలు గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొప్పుల దేవిదాస్, చుక్కబొట్ల ఆనంద్ మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న ప్రతీ కార్యక్రమంలో తమ వంతు సహాయ, సహకారాలు ఉంటాయన్నారు. గ్రామంలో పుట్టినందుకు తాము ఉద్యోగ వృత్తిలో ఎక్కడ ఉన్నా తామందరం ఒక్కతాటిపైకి ఉండి ఉద్యోగ సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. తాము పుట్టిన ఊరికి అన్నివేళలా తమకు తోచిన సహకారం తమ ఉద్యోగ సంఘము ఆధ్వర్యంలో అందిస్తామన్నారు. కార్యక్రమంలో చెన్నమనేని విలాస్, అనుముల ఆశన్న, కొనిగెల నారాయణ, సాయిరి సతీష్, మామిళ్ల నిఖిలేశ్, కొప్పుల సాయి, తొన్పుల ప్రశాంత్, గ్రామ పటేల్ కోడప నారాయణ, మాజీ సర్పంచ్ కోడప లింగు, కారోబారి ఆయిటి నర్సింగ్ పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన



నిరసన తెలుపుతున్న మాల సంఘం నాయకులు

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): ఎస్సీ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ జైనథ్ మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద మాల సంక్షేమ సంఘం నాయకులు బుధవారం నిరసన తెలిపారు. బిల్లులకు సంబంధించిన ప్రతులను దహనం చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తీరును ఎండగట్టారు. సమగ్ర కుటుంబ సర్వేలో మాల అని కాలమ్ చూపించకపోవడం కుట్రలో భాగమన్నారు. నాయకులు చిన్నన్న, సత్యనారాయణ, సంజీవ్, కార్తీక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: రాజ్యాంగంలోని 341 ఆర్టికల్ ప్రకారం వర్గీకరణ చేయాలని తాము చెప్పిన వినకుండా ఏకపక్షంగా అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఓ వర్గానికి వత్తాసు పలికేలా బిల్లు ఆమోదించడం సరికాదని మాలల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పుల రమేశ్ అన్నారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో సీఎం తీరును నిరసిస్తూ కలెక్టర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. అనంతరం సీఎం ఫ్లెక్సీని దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు వారిని లాక్కుకున్నారు. రోడ్డుపై బైఠాయించి సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, మేకల మల్లన్న, అశోక్, రాజేశ్వర్, మెట్టు ప్రహ్లాద్, జగదీష్, రమేశ్, ప్రదీప్, భూమన్న, ఊషన్న, లింగన్న పాల్గొన్నారు.

తలమడుగు: ఎస్సీ వర్గీకరణ బిల్లును నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. మాల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు క్రాంతి, జిల్లా నాయకులు గంగన్న మాట్లాడుతూ దశాబ్దాలుగా ఐక్యంగా ఉన్న ఎస్సీ కులస్తులను కేంద్రంలోని బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు కోసం వర్గీకరణ బిల్లును తీసుకురావడం సరికాదన్నారు. వెంటనే బిల్లును నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం నాయకులు దేవన్న, కాడే శ్రీనివాస్, ఎలుగు ఆనంద్, చంటి, నరసింహులు, రమేశ్, శ్రీనివాస్, రవి, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించడంపై మండల కేంద్రంలో బుధవారం మాల మహార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మాల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ స్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగబద్ధంగా చేయాలని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. వర్గీకరణ బిల్లు పత్రాలను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు అడెల్లు, కుర్మే నారాయణ స్వామి, పోశెట్టి, నవీన్, సుధాకర్, లక్ష్మణ్, రాఘవులు, అభిలాష్, వసంత్ పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బోథ్: ఎస్సీ వర్గీకరణ బిల్లును వ్యతిరేకిస్తూ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం బిల్లు పత్రులను దహనం చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎస్సీ వర్గీకరణ చేయాలని సంఘం మండల అధ్యక్షుడు ఎలుక రాజు డిమాండ్ చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మునేశ్వర్ సోమన్న, సందీప్, బోడ లక్ష్మణ్, సురేందర్, ఊషన్న, అమత్‌రావ్ పాటిల్, కొటాడి స్వామి భూమేష్, రమేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

ఇచ్చోడ: మండలంలోని జున్ని గ్రామస్తులు బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జాతీయ రహదారి నుంచి జున్ని వరకు బీటీరోడ్డు నిర్మాణం కోసం రూ.కోటి 40 లక్షల నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వాహనం అదుపు తప్పి ఒకరికి గాయాలు

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని లాండసాంగ్వి గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో బుధవారం బైక్ అదుపు తప్పి ఒకరికి గాయలయ్యాయి. అటు వైపు నుంచి వెళ్తున్న లాండసాంగ్వి గ్రామానికి చెందిన బొజ్జ శ్రీనివాస్, రాంసం రవిలు గమనించి గాయపడ్డ వ్యక్తిని చికిత్స కోసం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మహారాష్ట్రలోని పాటన్‌బోరికి చెందిన వ్యక్తి లాండసాంగ్వి గ్రామం మీదుగా ఆదిలాబాద్ పట్టణానికి వెళ్తున్న క్రమంలో బైక్ అదుపు తప్పింది. ఆయన బ్యాగులో ఉన్న డబ్బును క్షతగాత్రుడి బామర్దికి అప్పగించారు.

భీమన్న దేవుడికి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న ఆడే గజేందర్

నేరడిగొండ: మండలంలోని బుగ్గరాం(బి) గ్రామంలో కొలువైన భీమన్న దేవుడికి కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రతియేటా గ్రామంలో భీమన్న దేవుడిని పూజించడంతో గ్రామంలో సుఖశాంతులు నెలకొంటాయని తెలిపారు. ఈనెల 12న బుగ్గరాం(బి)లో గల భీమన్న గుట్టపై జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయన వెంట నాయకులు ఆడే వసంత్ రావ్, గంగారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నారాయణ రెడ్డి, కపిల్ దేవ్, పాల శంకర్ ఉన్నారు.

పండ్ల దుకాణాలు పరిశీలన



వ్యాపారులకు సూచనలు చేస్తున్న అధికారులు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్‌చౌక్‌లో గల పండ్ల విక్రయ దుకాణాలను మున్సిపల్ కమిషనర్ సీవీఎన్.రాజు, వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ బుధవారం పరిశీలించారు. రోడ్డు వరకు ఆక్రమించి దుకాణాలను ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తడం, ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని సందర్శించారు. రోడ్డు వరకు వేసిన షెడ్లను వెంటనే తొలగించాలని వ్యాపారులను ఆదేశించారు. ట్రాఫిక్‌కు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తేలా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న మల్యాల కరుణాకర్

గుడిహత్నూర్: మండలంలోని మన్నూర్ గ్రామానికి చెందిన కరాడ్ ప్రకాష్ మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు రూ.60 వేలు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్యాల కరుణాకర్ బుధవారం లబ్ధిదారుడికి అందజేశారు. ఈ డబ్బును వైద్యానికి వినియోగించుకోవాలని కోరారు. ఆయన వెంట నాయకులు నాగ్‌నాథ్ అప్పా, గణేష్ గౌడ్, ఆరీఫ్‌ఖాన్, ముస్తాపా, ఏక్‌నాథ్, నరేశ్ పాల్గొన్నా రు.

టవర్లను పరిశీలించిన టెలికాం డైరెక్టర్



టవర్లను పరిశీలిస్తున్న రవీందర్

బోథ్: మండలంలోని వజ్జర్, లెండిగూడ, జైతుగూడ, కేసుగూడ, చింతల్‌బోరి, పార్డి(కె) గ్రామాల్లోని బీఎస్ఎన్ఎల్ టవర్లను టెలికాం కమ్యూనికేషన్ డైరెక్టర్ రవీందర్ బుధవారం పరిశీలించారు. గ్రామాల్లో సిగ్నల్‌ను అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట నాయకులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.